Vadrevu Ch Veerabhadrudu

THE SONG ARRIVES

Selected Poems from

Kokila Praveshimche Kalam (2009)

A bilingual edition

Vadrevu Ch Veerabhadrudu

THE SONG ARRIVES

Vadrevu Ch Veerabhadrudu

THE SONG ARRIVES

Selected Poems from

Kokila Praveshimche Kalam (2009)

A bilingual edition

THE SONG ARRIVES
Selected Poems from
Kokila Praveshimche Kalam (2009)
A bilingual edition

Translated from Telugu by the poet himself
VADREVU CH VEERABHADRUDU

May, 2026

Cover painting 'The Branch of Palash' in watercolor &
inner ink drawing 'The Silkcotton Blooms',
Composing and lay-out
Vadrevu Ch Veerabhadrudu

Back cover photography:
AmruthaPurna Vadrevu

e-book released by
Vadrevu Ch Veerabhadrudu
First Floor, House No.56, Navodaya Colony
Mehdipatnam
HYDERABAD, Telangana state, 500 028
chinaveera@gmail.com
mobile: +91 94909 57129

For more resources please visit:
www.chinaveerabhadrudu.in

In memory of **Smt. Sanyasamma**, my maternal grandmother, whom I could never see but whose spirit flows through the song of the Koel in the forests of my native village.

వరసగా

కోకిల ప్రవేశించే కాలం (2009) నుండి

ఇస్మాయిల్ గారు	10
ఆగ్రాలో ఒక మధ్యాహ్నం	12
మహాబలిపురం తీర దేవాలయం	14
గోల్కొండ	16
హీరాబాయి బరోడేకర్	20
సరోద్ వాదనం, ఉదయసూర్యరశ్మి	22
చీనా చిత్రకారుడి కుంచె	24
మెలకువ వచ్చినప్పుడు	28
నారింజరంగు సంజకాంతి	30
కొన్ని సమయాలు నన్నెందుకు నిశ్చేష్టుణ్ణి చేస్తాయో	32
ఇంకా తెల్లవారని వేళల్లో	34
సాయంసంధ్యవేళ	36
నిద్రలేచీ లేవగానే	38
పర్షియావాడు తివాసీ నేసినట్టుగా	40
కొత్తపుస్తకం రాగానే	42
లేవగానే ఆకాశం ముందు	44
పువ్వు:ల్లానే రోజులు కూడా	46
ఫాల్గుణపరాగం	48
జలాలుద్దీన్ రూమీ	50

Contents

From *Kokila Praveshimche Kalam (2009)*	08
Ismail, the Poet	11
An Afternoon in Agra	13
Mahabalipuram	15
Golconda	17
Hirabai Barodekar	21
Sarod and Sunshine	23
Whenever I See Those Ancient Peaks	25
The Moment of Waking	29
The Orange Glow of Dusk	31
I Do Not Know Why	33
Before the Break of Dawn	35
At the Hour of Dusk	37
The Only Way	39
The Way a Persian Artisan Weaves	41
When a New Book Arrives	43
The Infinite Conversation	45
Like Flowers, Days Too	47
Phlguna Pollen	49
Jalaluddin Rumi	51

లాక్కుంటే అసలే రావు 52
రంగులు కలిపే పద్ధతి 54
వేపచెట్ల పిలుపులు 56
నన్ను కడుపులో దాచుకుని మా అమ్మ 58
అడ్డు తప్పుకున్నాను 60
పురిటి మంచం చెంతన 62
ఆశించింది మరీ ఎక్కువేమీ కాదు 64
పదం లోపల ఏముంటుంది 66
మంకెన పూలకొమ్మ 68
ఆ కవులంతా ఈ దారినే 70
ప్రతి చెట్టూ ఒక జ్వాల 72
కొత్తప్రతి 74
రాయాలనుకున్న కవిత 76
రోజువారీ జీవితం 78
సంజీవని కోసం 80
ఆ ఒక్క పిలుపుతో 82
ఆ ఒక్క కూజితంతో 84
లోకమొక కోకిల కోసం 86
నువ్వు మాత్రమే పాడే పాట 88
పసరువాసనల ప్రాకృతిక కవిత 90
వసంతకాల సాయంకాలం 92
కోకిల ప్రవేశించే కాలం 94
వివరణలు 97

The Unforced Line 53
The Tree's Palette 55
The Call of the Neem 57
Carrying Me in Her Womb 59
Stepping Aside 61
The World's Midwife 63
Not Much to Ask 65
The Anatomy of a Word 67
The Branch of Palash 69
The Ancient Compact 71
The Flame of the Leaf 73
The New Edition 75
The Unwritten Poem 77
The Quotidian 79
In Search of Sanjivini 81
At That Single Call 83
With That One Song 85
The World and the Koel 87
The Song Only You Can Sing 89
A Poem of Raw, Green Scent 91
A Spring Evening 93
The Song Arrives 95
Notes on the poems 97

From

Kokila Praveshimche Kalam (1986)

On 28th March 1986, when I launched my first poetry collection, *Nirvikalpa Sangitam* (Music Without Shadows), I was a twenty-four-year-old clerk in Rajahmundry, possessed by a 'haunting homesickness' for the tribal forests of my childhood. Today, four decades later, I stand at a different threshold; having retired in 2022 after thirty-five years of service in the tribal heartlands of Andhra Pradesh and Telangana, that homesickness has finally ripened into a profound presence.

My journey has been defined by the dialectics of action and silence. After the 2004 release of my epic, *Punaryanam*- a work that smoldered in my heart for over a decade- I fell into a five-year silence. Living in Hyderabad and adjusting to the routine, I finally found the leisure to observe the 'unforced' arrival of mornings and evenings, smelling the earthly scent of the neem trees of the Deccan and suddenly recollecting the fragrance of my prenatal days in the Eastern Ghats.

This period of quiet observation led to a stylistic transformation. The 'torrential' density of my earlier work has given way to a simpler, more pristine line- the result of a deep immersion in the Tang-era Chinese masters and the spirit of Jalaluddin Rumi. I realized that the greatest challenge for a poet is not to scale the mountain, but to step aside and let the mountain be seen.

This volume of 41 poems is the harvest of that realization. It is a 'new edition' of a life already lived. The imagery of the 'Persian artisan' and the 'village tailor' recurs here, but with a new insight: the poet is no longer the weaver, but the witness. The geography remains rooted in the wood-apple forests and myrobalan groves of the hills, yet the lens is now one of 'temple-stillness.'

The emotional core of this collection was forged in 2005, when I lost both my parents. Though they departed- my father taking the 'path of blooming mangoes' and my mother the 'way of flowering neem'- they continue to bless me through the cycle of seasons. In these verses, the Koel acts as the 'World's Midwife,' its song a surgical strike that reminds us, as Neruda once reminded Chile, that 'an ocean still exists' beneath the city's wheels.

I have spent my life moving between the 'drudgery of routine' and the 'mists and sunshine' over the mountains and forests, seeing life upturned by globalization and the 'litany of ash' in corridors of power. Now, the torrent has become a clear stream. These poems are my 'cup of honey,' gathered from rose-hued dawns and deep midnights to be offered as a 'green awning'- a gift of raw, green scent from the soil of Sarabhavaram, my birth place- rolled up for you. The season of the Koel has returned. The window is open. And the song, at last, is unforced.

ఇస్మాయిల్‌గారు

పురాతన చీనా చిత్రకారుడెవరో
సన్నని గీతల్లో ఆకుపచ్చనీ,
లేత పసుపునీ అద్ది
చిత్రించిన వెదురుపొద.

మాఘమాసపు గుర్రాలు పరుగెత్తిన నేలమీద
పచ్చగా పరచుకున్న మామిడిపువ్వు.
సంధ్యవాలుతున్న వేళల్లో
ఆకాశానికి హారం వేసిన కొంగలబారు,
పూర్ణకలశ పవిత్ర నిశ్శబ్దం.

సముద్ర తరంగాలు ఎగిసిపడుతూనే వుంటాయి,
ఆయన తన చిన్న టీపాయ్ చెంత
రహస్య మృదులాచ్ఛాదన కప్పుకొంటున్న
టీ వెచ్చదనాన్ని ఆప్యాయంగా అనుభవిస్తోంటాడు.

అప్పుడు, మనం
మన గొప్ప కష్టాలన్నింటిమధ్యనా
ఓపిక తెచ్చుకుని
ఆయన చూస్తున్న దిక్కుకేసి తలెత్తిచూస్తాం.

అక్కడేముంటుంది?
ఒక పిచుక, ఒక పువ్వు, ఒక హైకూ.

Ismail, the Poet[1]

Ancient Chinese scroll:
lemon-yellow, pale green,
a thicket of bamboo.

Mango blossoms spread
where the horses of winter once galloped.
A flight of cranes garlands the twilight;
the sacred silence of a full pitcher.

The ocean waves surge without end.
But he sits at a small teapoy,
watching the tea's secret, soft veil
as he savors its warmth.

And we, in the thick of our great struggles,
gather our patience and lift our eyes
to where he gazes.

What is there?
A sparrow. A flower. A haiku.

ఆగ్రాలో ఒక మధ్యాహ్నం

ఆకాశమంతటా ఆవరించిన
మలిహేమంతపు ఎండలో
ఆగ్రాలో ఒక మధ్యాహ్నం,
పండులో పుల్లదనంలాగా చలి.

పురాతన స్వప్నం తాజమహల్ ఎవరో
నిన్నరాత్రే భూమ్మీద ప్రతిష్టించినట్టుంది.

మెరిసిపోతున్నవి పాలరాతి గుమ్మటాలు
ధవళ అపరాహ్ణ శోభలో.
సాగిలబడుతున్నారు దాని ఎదట
కొత్త ఆరాధకులు మరికొందరు.

నా ఎదట పచ్చికలో ఒక పుష్పం,
దాని పరాగ కేంద్రంలో భ్రమరం.

పుష్పం కోసం భ్రమరం,
భ్రమరం కోసం పుష్పం.
వాటి మిలన పునర్మిలనాలతో
నా కళ్ళు పండగ చేసుకున్నాయి.

మూగుతూనే ఉన్నారు మనుషులు
కెమేరాల్తో ఆ రమ్యమహల్ చుట్టూ.

ఈ మధ్యాహ్నం నా ఎదట
దినాంతానికి రాలిపోయే
అజేయ పుష్పం, షాజహాన్ కన్నా
ప్రేమోన్మత్త భ్రమరం.

An Afternoon in Agra

In the late autumn sun,
an afternoon in Agra.
A chill hangs in the air
like the tartness of ripening fruit.

This ancient dream, the Taj Mahal,
still looks as fresh as yesterday.

Upon the marble domes,
the afternoon light gleams white.
Before the monument, prostrate,
a new generation of admirers.

A flower on the lawn before me,
a bee amid its pollen.

The flower for the bee,
the bee for the flower.
As I watch them meet-
what a delightful sight!

Streams of people, cameras in hand,
still swarm around the building.

But this afternoon, before me:
a flower that fades by evening, yet invincible.
And there, a bee
even more passionate than Shah Jahan.

మహాబలిపురం తీర దేవాలయం

విరామంలేని సాగర నేపథ్యంపైన
ఒకడొక పద్యం నిర్మించి వెళ్ళిపోయాడు.
మాటపైన మాటను పొదిగినట్లుగా రాయిపైన రాయి,
భాషలో భావాన్ని యిమిడ్చినట్లుగా శిలపై చిత్రం.

ఎందరో ప్రతి సాయంత్రం
అక్కడికి వెళ్ళివస్తుంటారు,
ఆ పద్యం వారికి వినిపిస్తూనే వుంటుంది,
బోధపరుచుకునే వారేరీ?

అక్కడ కొన్ని గవ్వలు
కిరాయి గుర్రాలు
ఈతగాళ్ళు
ఈదులాడే ప్రేమికులు
శిలగా మారిన ఒక కవి,
కరిగి ప్రవహించే అతని పద్యం.

నేను కూడా ఒక సాయంకాలం
అక్కడికి వెళ్ళివచ్చాను.
యిక ఆ పద్యం సుగంధం
నన్ను యీ జన్మకి వీడదు.

Mahabalipuram

Against the backdrop of restless waves
someone built a poem and left.
An architecture of stone
where words are placed upon words-
feelings carved in the language of hands.

Every evening
so many come and go.
The poem roars aloud,
but who can grasp its meaning?

On the beach, a few shells,
horses for hire, swimmers,
and lovers immersed in each other.
On the shore, the poet who turned to stone-
and his poem that melts and flows.

I, too, visited that place
one evening.
The fragrance of that poem
will not fade for the rest of my life.

గోల్కొండ

చెక్కుచెదరని పదాల్లో ఎవరూ కాపురముండరు.
పరిణతి చెందిన శబ్దాలు రాళ్ళుగా గోళాకృతిలో
ఒకదాన్నొకటి పెనవేసుకుంటాయి.

పూర్తి అర్థంలో వికసించిన ఒక పద్యం నుండి
జనావాసం దూరంగా జరిగిపోతుంది.

ఒక స్మృతిగా,గోపురంగా మిగిలిపోయే పదాల్ని పట్టుకుని
కొన్ని సంకేతాలు, కొన్ని పక్షులూ మాత్రమే వచ్చిపోతుంటాయి.

నేను నా జీవితాన్ని పునఃప్రారంభించాలనుకున్నప్పుడు
ఒక విరిగిన పదం ఆసరాగా నా అంగాంగాల్నీ కూడదీసుకున్నాను.
పరిశోధకులు మాత్రమే నడుస్తున్న నేలమీద
దుమ్ము కూడా చెలరేగని నిర్లిప్త ప్రశాంతతని
పాకుతూ ఆవరిస్తున్న పచ్చిక చెరిపెయ్యడం చూశాను.

అమీర్ ఖుస్రో గజల్ చుట్టూ ఒక సాలీడు గూడు అల్లుతోంది,
మనుషులు వదిలిపెట్టినా సంధ్యారశ్మి ఎవరినీ వదులుకోదు.

నిర్జనంగా ఉన్నాయనుకున్న మృతశబ్దాల చుట్టూ ఒక హోరు,
మనకి పరిచయమైన అర్థాల్ని మరిచిపోయినప్పుడే ఆ హోరు వినగలం.

మధ్యాహ్నపు ఎండ ఎండగా ఉండగానే ఒక చిరుజల్లు తడిపిపోయింది,
చతురస్రాకారపు మాటలపైన తేమ నీడలు పరుచుకున్నాయి.

తమని వదిలిపెట్టిపోయిన సహచరుల్ని పాతిపెట్టినట్టు
పదాల్ని అక్కడ నిక్షిప్తం చేసారు.

Golconda[2]

No one can dwell within words that are flawless.
As words mature, they calcify into spheres of stone,
entwining one with another.

When a poem blossoms into its absolute meaning,
the inhabitants slowly drift away.

Only symbols and birds remain, clinging to words
that endure as monuments and domes.

When I sought to begin my life anew,
I leaned upon a broken word to gather my scattered self.
On a ground where only scholars now tread,
I watched the creeping grass erase a detached silence-
a stillness where not even the dust is disturbed.

Around a ghazal of Amir Khusro[3],
a spider weaves its web.
Though men may abandon this place,
the twilight glow forsakes none.

A roar echoes around words thought to be dead and
deserted;
we hear that resonance only when we forget
the meanings we once knew.

A sudden drizzle washed the afternoon sun,

మట్టిలో కలిసిన ప్రతి పదమూ
తిరిగి ఒక కొత్త అర్థంగా మొలుస్తుంది.

spreading shadows of moisture over square-cut words.
As if burying the companions they left behind,
they enshrined their words here.

Every word that returns to the earth
shall rise again, beginning a new meaning.

హీరాబాయి బరోడేకర్

వేసవిని నీ కిటికీ బయటే నిలవరించింది
ఆకుపచ్చని పత్రాలావరించాయి నీ ఆకాశాన్ని.

పువ్వుల్లో తొలిజాముల తేనెలూరుతున్నాయి,
లోకం మెలకువని కాదని నీ కలలు గుసగుసలాడుతున్నాయి.

చాలా రాత్రుల తరువాత వచ్చిందామె నీకోసం.
మంచు రాత్రుల్లో వరి కంకులు
మత్తుగా ఊగినట్టు
ఆమె లోలకుల మెత్తని అల్లరి.

నువ్వు చెప్పాలనుకున్నవేవో
గాలి తెమ్మెరలు ఊసులాడిపోతున్నాయి.

దావానలం చెలరేగిన అరణ్యంలో
నువ్వొక నీలితరగని చూసావు.
దగ్ధ ప్రపంచం కోసం
నీకొక అమృతవర్షిణి దొరికింది.

ఇప్పుడు చెప్పగలవు నువ్వు,
ఒకరి జీవితానందం
మరొకరి సంతోషంలో
వుందని.

Hirabai Barodekar[4]

Your window stalled the summer heat outside;
a canopy of green draped across your sky.

In the heart of flowers, the first honey gathers,
while your dreams whisper, holding
the wakeful world at bay.

After so many nights, she has come to you.
Her earrings stir with a soft, melodic mischief-
like heavy stalks of grain swaying
in the intoxication of a misty night.

Whatever it was you wished to say,
the breezes have already whispered it away.

Amidst the forest consumed by wildfire,
you glimpsed a ripple of blue.
For this scorched and burning world,
you found a rain of nectar- the *Amrutavarshini*[5].

Now, at last, you can say:
the joy of one's life
is found within the happiness of
another.

సరోర్ వాదనం, ఉదయ సూర్యరశ్మి

టేబుల్ పైన ఉదయ సూర్యరశ్మి,
టేప్ నుండి వినవస్తున్నదొక సరోద్ వాదనం.

అరవిందాలు పూసిన కొలను,
మందారాలు విరిసిన తోట,
ప్రభాతం ఒక స్వర్ణహంస,
రాగం ప్రత్యూష పవనం.

అలజడి శమించిన వేళ
శాంత సరోవరం నా చుట్టూ.
నా చిన్ని రెక్కల పైన అద్దాలు,
గది అంతా ఒక పరాగ సౌఖ్యం.

తాపం లేదు, పశ్చాత్తాపం లేదు.
ఆ అంగుళులు మొదట మీటినప్పుడు
అనాహత నాదం ఎక్కడ మేల్కొందో
అదే పునః పునః జాగృతమౌతోంది.

ఎక్కడికి పయనించానో తెలీదు,
హృదయం ఒక నావ అయింది.
ఎవరిని కలిసానో తెలీదు,
ఒక సమాగమం పూర్తి అయింది.

Sarod and Sunshine

Morning sunlight touches the table;
strains of a Sarod drift from the player.

A pond where lotuses slowly unfold,
a garden where hibiscus bloom.
The dawn is a golden swan,
the raga, a morning breeze.

As the turbulence of the world subsides,
a serene lake spreads around me.
Mirrors shimmer upon my tiny wings;
the room is steeped in the bliss of pollen.

No burning heat, no lingering regret.
From the moment those fingers struck the strings,
the *Anahata*[6]- the unstruck sound- awoke,
rising again and again in endless resonance.

I know not where I have journeyed;
my heart has become a boat.
I know not whom I have met;
yet, the communion is complete.

చీనా చిత్రకారుడి కుంచె

ఆ ప్రాచీన పర్వతశిఖరాల్ని చూసినప్పుడల్లా
మొదట కలిగేది వివశత్వం, అప్పుడు దిగులు.
ఇంకా రూపుదిద్దుకోని కవిత రహస్యమణిలాగా
నన్ను వేధించడం మొదలెడుతుంది.

కొండల్ని చూస్తూనే వెళ్లవలసిన దేశమేదో
వెళ్ళకుండా రోజులు వెళ్ళిపోతున్నాయనిపిస్తుంది.
మాఘమాస సాయంకాలాల నులివెచ్చని
కొండగాలి హృదయాన్ని కోతపెడుతుంది.

అధిరోహించవలసిన శిఖరాలు, దాటవలసిన ప్రవాహాలు
అర్థం చేసుకోవలసిన అనాది సంకేతాలు,
కనవస్తున్న ప్రపంచం కనలేని బరువుగా
నా మీద ఒరిగిపోతూంటుంది.

పురాతన చీనా మానవుడికీ ఇదే సమస్యనుకుంటాను,
ఆకాశంలోకి చొచ్చుకుపోయిన మహోన్నత పర్వతశ్రేణిని
అతడట్లా సుదీర్ఘకాలంపాటు చూస్తూనిలబడ్డాడు,
ఎక్కలేదు, దాటలేదు, విస్మరించి తన బతుకు బతకలేదు.

కొండలపైన సముద్రంలాగా కమ్ముకునేమంచు,
పురాతన భాషలో పాటలుపాడే బండరాళ్ళు,
ఆ కొండలు తనకోసం శిరస్సు వంచవు,
తాను చేతులు చాచి వాటిని అందుకోలేదు.

The Winged Mountains

Whenever I look at those ancient peaks,
first comes a trance, and then an ache.
A poem yet to be born begins to haunt me
like a secret, glimmering gem.

Watching the mountains, I feel I have failed
to reach the country where I belong.
The lukewarm breeze of a Magha evening
leaves a sharp cut upon my heart.

Peaks to scale, currents to cross,
primeval signs I must decipher–
the visible world leans against me
with a weight I cannot endure.

I think it was so for the ancient Chinese man:
he stood for ages, gazing at the great ranges
that pierced the very sky.
He could not climb, could not cross,
yet could not turn away to live his life.

Mist covers the hills like an ocean;
boulders sing in a forgotten tongue.
The mountains would not bow to him,
nor could his hands reach out to grasp them.

ఇలాకాదని ఒక కుంచెతీసుకు సిరాలో ముంచాడో లేదో
రెక్కలుచాపుకుంటూ కొండలతడి ముంగిట వచ్చి వాలేయి.

But the moment he dipped his brush in ink,
the mountains spread their wings
and flew down to settle
at his very door.

మెలకువ వచ్చినప్పుడు

మెలకువ వచ్చినప్పుడు ఒక్కసారిగా మెలకువ వచ్చినట్టుంటుంది,
అప్పుడు గుండె నిలకడగా కొట్టుకుంటుంది.
స్వప్నాల గురుతులేవీ ఉండవు, జ్ఞాపకాలగాట్లలో రక్తం స్రవించడం
ఆగిపోయిఉంటుంది, కొత్త ఊహలేవీ ఇంకా మొగ్గతొడగవు.

మెలకువ వచ్చిన క్షణం తటాలున లేవడం మంచిది,
నిద్ర ఎక్కడికో పోయినట్టేఉంటుందిగాని, మళ్లా వలపన్నడానికి
ఏ పొంతనో పొంచిఉంటుంది, కలలు చెదిరినట్టే ఉంటాయిగాని
అవి ఇంకా పాలుకారుతూ నీ తలగడ తడుస్తూనే ఉంటుంది.

మెలకువ రాగానే నిన్ను నువ్వు కూడదీసుకుంటున్నట్టుంటుంది.
ఉండఉండలుగా చెదిరిపోయిన సమస్తాంగాలూ
ఒక స్ఫురణలోకి ఒదిగినట్టే ఉంటుందిగానీ, మళ్ళా మరుక్షణమే
కరిగినీరైపోయే ప్రమాదమూ పొంచిఉంటుంది.

ఆ ఒక్క క్షణాన్ని రెండు చేతుల్తో జాగ్రత్తగా పట్టుకో, పేపర్ వాడు
వార్తాపత్రిక ఇంట్లో గిరవాటుపెట్టి వెళ్ళిపోయినట్టుగా,
కుళాయి నీళ్లుచిమ్మినట్టుగా, పొయ్యి మీద పాలు పొంగినట్టుగా,
కాలం కబళించకముందే తటాలున లేవడం మంచిది.

The Moment of Waking

When you wake, you are suddenly, fully awake;
your heartbeat finds its steady pulse.
No traces of dreams remain,
The bleeding from memory's old wounds has ceased,
and new thoughts have yet to bud upon the stem.

Rise the very moment you wake.
Sleep may seem gone, but it lurks nearby,
ready to cast its net once more
Dreams may appear scattered,
Yet they still weep their milk, dampening your pillow.

Awakening is a gathering of the self.
All your limbs, once tumbled and astray,
Seem to pull together into one single breath-
before they dissolve and flow away.

Grasp that fleeting second with both hands.
Like the newsboy who flings the paper and is gone,
Like the gush of the morning tap
or the milk boiling over on the stove-
rise, before time devours you.

నారింజరంగు సంజకాంతి

నారింజరంగు సంజకాంతి
నీలాకాశంలో కలిసిపోయేవేళ,
ఆకాశానికీ, భూమికీ మధ్య
గుప్పున ఊదారంగుపరిమళం.

పండుటాకుల వేపకొమ్మలమధ్య,
ధూపం వేసినట్టు తొలి వెన్నెల.

నగరం తనున్నచోటే మాయమై
మా ఊరు ప్రత్యక్షమైంది.
కొన్ని అనుభవాలకు మాటలుండవు,
రంగులు మటుకే..

The Orange Glow of Dusk

When the orange hue of sunset
Melts into the blue of the sky,
Between the heavens and the earth
A violet fragrance suddenly blooms.

Amidst the yellowed leaves of the neem tree,
The first moonlight drifts like incense.

The city vanishes where it stands,
And my village appears in its place.
For some experiences, there are no words-
Only colors.

కొన్ని సమయాలు నన్నెందుకు నిశ్చేష్టుణ్ణి చేస్తాయో

కొన్ని సమయాలు నన్నెందుకు నిశ్చేష్టుణ్ణి చేస్తాయో,
కొన్ని నిశ్శబ్దాలు, కొన్ని జాడలు.
అపరాహ్ణవేళనీడ ఒక్కటి చాలు
నన్ను పూర్తిగా మైమరపించేటందుకు.

పొద్దున్నే గోడలమీంచి పాకే సూర్యకాంతిని
చేతుల్తో పట్టుకోవాలని ప్రయత్నిస్తాను.
ఆకులగుబుర్లు ముదురు నీడల్లో
ఇంద్రచాపవర్ణాలు వెతుక్కుంటుంటాను.

పురాతన చీనాకవీంద్రుడు వాంగ్‌వెయిలాగా
బహుశా నేనూ గత జన్మలో చిత్రకారుణ్ణైవుంటాను.

I Do Not Know Why

I do not know why certain moments leave me
transfixed-
Certain silences, certain lingering traces.
The slant of an afternoon shadow is enough
To make me forget myself entirely.

In the morning, I try to catch the sunlight
with my hands
As it creeps across the walls.
I search for the colors of the hidden rainbow
Deep within the dark clusters of leaves.

Like the ancient Chinese master, Wang Wei[7],
Perhaps I, too, was a painter
In a previous life.

ఇంకా తెల్లవారని వేళల్లో

ఇంకా తెల్లవారని వేళల్లో దేవతలు తిరుగుతుంటారు,
ఒక్కొక్క ఇంటికప్పుమీంచీ చంద్రుడు వాళ్ళని పలకరిస్తుంటాడు.

ఏ తోటలోంచో అల్లుకునే తీపిగాలులు,
సంపుల్లో నీళ్ళు పడుతున్న చప్పుడు,
కలల కౌగిలింతలను విడలేని
నిద్రలతో గూడుకట్టుకున్న నిశ్శబ్దం.

తక్కినవారంతా నిద్రిస్తున్నప్పుడు
నీ ఒక్కడి మెలకువా నీకేమిస్తున్నది?
నిశాంతవేళల సంచారం
నిజంగానే ఒక నైతికోద్యమం.

ఇక ఆ చివరి మేడమీంచి కూడా చంద్రుడు దిగిపోగానే
ఎవరింటినుంచో అలారం చప్పుడు వినవస్తుంది.

Before the Break of Dawn

In the hours before the dawn has broken,
The gods are afoot, wandering the streets;
The moon, from house to house,
Leans over the rooftops to greet them.

Sweet breezes drift from a garden nearby,
The rhythmic pulse of water fills the sumps-
A silence remains cocooned in sleep,
Reluctant to break from the embrace of dreams.

While all others lie in slumber,
What does your solitary wakefulness bring you?
To be a wanderer in these fading hours of night
Is, in truth, a moral crusade.

But once the moon steps down
From the very last terrace,
The ring of an alarm begins to drift
From a window somewhere nearby.

సాయంసంధ్య వేళ

సాయంసంధ్య చెరువులో ఎర్రరంగు పోసింది,
నీటితరగల భుజాలమీద తామరపూలు తలవాల్చాయి.

అక్కడ చెరువు కట్టుమీద యానాది సమూహం,
నేలను చీల్చుకు పుట్టిన ఒక సమాజం.

గొడుగుల్లాగా పూరిగుడిసెలు,
కమిలినమొగ్గల్లాగా పసిపిల్లలు,
యుగాలుగా నడుస్తున్నదదే జీవితం.
ముకుళితమవుతున్న మరొక దినాంతం.

నాలో ఒకరు
వాళ్ళని నావైపు రమ్మంటున్నారు;
నాలో మరొకరు
నన్ను వాళ్ళవైపు పొమ్మంటున్నారు.

At the Hour of Dusk

Dusk has poured crimson into the lake;
on the shoulders of the waves,
the lotuses lean their heads.

Upon the embankment dwell the Yanadi[8]–
a people who split the earth
to be born.

Their huts are tattered umbrellas,
their children sun-scorched buds.
For ages, this life has flowed unchanged,
as another day draws to its close.

One voice within me
calls them to my side.
Another
urges me to join theirs.

నిద్ర లేచీలేవగానే

నిద్ర లేచీలేవగానే మరింకేమీ చేయకుండానే
ఒక్క ఉదుటున ఆమె ముందు మోకరిల్లాలి.

కళ్ళునులుముకుంటూనే
చీకట్లో తడుముకుంటూనే
మరెవ్వరితో మాట్లాడకముందే
నువ్వామె ముందు పోయి కూచోవాలి.

పల్లెల్లో గృహిణులు పొద్దున్నే
మరే పనీ చేయకముందే
పాలుపితకడానికి కూచున్నట్టు,

నదీతీరాన సాధువులు
మరేపనీ లేకుండా
సంధ్యకోసం వేచిఉన్నట్టు,

రాత్రంతా బావుల్లో నీళ్ళూరినట్టు,
పూలకడుపుల్లో తేనెలు చేరినట్టు,
పొలాల్లో కంకులు పాలు పోసుకున్నట్టు,

నువ్వామె చెంత చేరి కూచోవాలి,
మరొక దారిలేదు.

The Only Way

The moment you wake, before all else,
go and kneel before her.

Rubbing sleep from your eyes,
groping through the lingering dark,
before you speak a single word-
Go and sit beside her.

Like village women at dawn
sitting to milk the cows;
like sadhus on the riverbank
waiting for the sun;

As water seeps into the well through the night,
as honey gathers in the heart of the flowers,
as grain stalks swell with milk in the fields-

you must go and sit beside her.
There is no other way.

పర్షియావాడు తివాసీ నేసినట్టుగా

పర్షియావాడు తివాసీ నేసినట్టుగా,
నేనూ ఒక వస్త్రాన్ని నేస్తున్నాను.
ఆ నేతలో కొంత వెలుతురు,
కొంత చీకటి.

కొన్ని జ్ఞాపకాలు, కొంత ఊహ,
దాటి వచ్చిన మలుపుల ధూళి.
పూర్వారణ్యాలన్నిటినీ మంటలాగా
చుట్టబెడుతున్న శిశిరం.

ఆ వస్త్రంమీద కొన్ని కథలు,
కొన్ని బొమ్మలు, కొన్ని ఒట్టి గీతలు.
బహుశా కొంత దిగులు, పశ్చాత్తాపం,
కాలం ఒక కండెగా పేనుతున్న దారం.

ఈ రంగుల తివాసీ మీద
ఎవరో ఎప్పుడో కూచుంటారు,
ఒక పెళ్ళి విందు, పానగోష్ఠి;
కొంత జీవితోత్సవం కొనసాగుతుంది

సంరంభం ముగిసిపోయాక
తివాసీ మడిచిపెట్టి గోడకాన్చినప్పుడు,
అక్కడ నేలమీద ఎవరూ చెరపలేని
వెలుతురు మరకలు.

The Way a Persian Artisan Weaves

Like a Persian artisan weaving a carpet,
I, too, create a tapestry.
In this weave, there is light,
and there is dark.

A handful of memories, a touch of imagination,
the dust of the many turns I have taken;
and a winter wrapping ancient forests
like a slow-moving flame.

Upon this cloth, I weave a few tales,
a few images, sometimes merely lines-
a trace of grief, a hint of regret,
with time as the spindle, spinning the thread.

On this carpet of colors,
someone, someday, will sit-
a wedding feast, a gathering of wine,
a celebration of life unfolding.

But once the revelry subsides,
and the carpet is rolled against the wall,
there remains upon the floor
stains of light that no one can erase.

కొత్త పుస్తకం రాగానే

కొత్త పుస్తకం రాగానే దాన్నొక్కమారుగా చదవలేను,
ముందు దాన్ని చూస్తాను, చేతుల్తో తడుముతాను.
అట్టవేస్తాను, అప్పుడు, నా ఎదటే రోజూ
కనబడేటట్టు పెట్టుకుంటాను, అటువెళ్ళినప్పుడు,
ఇటువచ్చినప్పుడు ఎప్పటికప్పుడు చూసుకుంటూంటాను.

కొత్తదేశం వెళ్ళినట్టుగా, కొత్త గృహంలా,
కొత్త పుస్తకం నాలో కొంత బెదురు కలిగిస్తుంది.
కొంత కుతూహలం, స్పష్టంగా చెప్పలేనుగాని
ఎందుకో కొంత సంకోచం.

నన్నెవరో మాయం చేస్తారన్న భయం.
బహుశా మృత్యుభీతి, కొత్త పుస్తకం
బతుకుమీద కొంత ఇష్టం పుట్టిస్తుందని
కూడా గ్రహించాను.

అప్పుడు, నెమ్మదిగా,
ఒక ఏకాంతక్షణంలో దానిలోకి దూకేస్తాను.
లోతుల్లో, బలమైన చేతులు,
వెచ్చగా, నన్ను చుట్టుకుంటాయి.

ఈలోగా, మరొక కొత్త పుస్తకం
బల్లమీద వచ్చి చేరుతుంది.

When a New Book Arrives

When a new book arrives,
I cannot read it at once.
First, I gaze at it; I trace its edges.
I wrap it in a cover and place it
where it meets my eye every day.

Like visiting a foreign land
or entering a new house,
a new book stirs a certain trepidation–
a spark of curiosity,
and a strange, lingering hesitation.

A fear, perhaps, of being spirited away.
A brush with the fear of death,
yet a new book also kindles
a sudden, fierce ache for life.

Then slowly, in a solitary moment,
I dive into its depths.
Deep down, powerful arms reach out
to wrap me in a warm embrace.

Meanwhile, another new book
takes its place upon my desk.

లేవగానే ఆకాశం ముందు

లేవగానే ఆకాశం ముందు
మోకరిల్లడంతో
రోజుమొదలవుతున్నది, ప్రార్థనలతో
ప్రభాతం వెచ్చబడుతున్నది.

ఇక రోజంతా ఎందరినో కలుస్తాం,
పరిచితుల్నీ అపరిచితుల్నీ,
కొన్ని బంధాలు పెంచుకుంటాం, కొన్నిటిని
తెంచుకోవాలనుకుంటాం.

రోజు గడిచేటప్పటికి, నాటకం ముగుస్తుంది.
పాత్రలన్నీ నిష్క్రమిస్తాయి,
సంభాషణలు గాల్లో కలిసిపోయి
శూన్యం పేరుకుంటుంది.

తెల్లవారుతుంది, ఒక గుడ్డ తీసుకుని
మరకల్ని తుడిచేస్తాం, కూచున్నమేరకొక
దీపం వెలిగిస్తాం, ఎవరినో రమ్మని
ఆహ్వానిస్తాం,ప్రేమగా వేడుకుంటాం

అప్పుడు నీ మాటలాలకిస్తున్నవారెవరో
వారే అత్యంతసన్నిహితులనిపిస్తుంది.
మీ అనంతకాల సంభాషణ వినటానికి
ఆకాశం నీ కిటికీవైపు ఒరుగుతుంది.

The Infinite Conversation

The day begins
As you kneel before the sky;
The dawn grows warm
With the breath of prayers.

Throughout the day, we encounter so many-
The familiar and the stranger alike.
We weave ourselves into some lives,
And struggle to untangle from others.

When the day is done, the play ends.
The players exit ,
dialogues dissolve into the wind,
And a vast silence settles.

Then dawn returns. We take a cloth
To wipe away the stains of yesterday;
We clear a space for the morning light,
And invite the world back with love.

Those who hear your words
are your closest kin.
The sky leans toward your window
to catch your infinite talk.

పువ్వుల్లానే రోజులు కూడా

పువ్వుల్లానే రోజులు కూడా
ఒక్కపూట వికసించి
వాడిపోతాయి,
మిగిలేది ఒక్క తునక తేనె.

రోజూ ఒక్కొక్క గుక్క మకరందం పీల్చుకుని
తేనెపట్టు అల్లుకుంటున్నాను,
అందులో రాగరంజిత ప్రభాతాలతో పాటు
అర్థరాత్రుల నిశ్శబ్దం కూడా.

గాయాలనుండి కూడా తేనెప్రసవిస్తుంది.
ఇది కూడా తెలుసుకున్నాను,
నువ్వొక భ్రమరానివి కాగలిగితే, రోజూ
నీకోసమొక పుష్పం సంసిద్ధం.

నువ్వు కూర్చిపెట్టుకున్న తేనెలు
పాటలుపాడుతుంటాయి, కొన్నాళ్ళు పోయాక
నిన్ను వెతుక్కుంటూ ఎవరో నీ ఇంటికొచ్చి
ఆ మధువుతో తమ పెదాలు తడుపుకుంటారు.

అప్పుడు వాళ్ళ చలితాధరాలు కూడా
పాటలు పాడటం మొదలుపెడతాయి.

Like Flowers, Days Too

Like flowers, days too
bloom and wilt
in a single turn of light.
All that remains is a fragment of honey.

Sip by sip, I weave a honeycomb,
storing each day's nectar-
the rose-hued dawns
and the deep silence of midnights.

Even from wounds, honey can drip.
This, I have come to know:
if you can become the honeybee,
every day can bloom a new flower.

The sweetness you gathered will sing;
years from now, a stranger will come
to moisten her lips with that vintage.

Then, even those trembling lips
will break into song.

ఫాల్గుణ పరాగం

ఏ లోకంలోనో వెలిగించిన దీపంలాగా చంద్రుడు.

ఆకాశాన్ని చూడగానే మా ఊరు కనిపిస్తుంది,
ఆ వెంట ఒక అలౌకిక నిశ్శబ్దం.

ఇంకా తెల్లవారని ఆ కొసరాత్రివేళ,
పడమటి వైపు తలుపు తెరిచినట్టు
పచ్చనికాంతి, అటువైపు
మైదానాలమీంచి దిగులుపాట.

ప్రతి మలుపులోనూ
కానవస్తున్న వెలుతురిది.
నేడు నిన్నను గుర్తుకు తెస్తున్నది సరే,
నిన్న తోచిన జ్ఞాపకమెప్పటిది?

ఆకాశంలో పువ్వు పూస్తే,
ఆ పరాగధూళి
చెలరేగింది
హృదయంలో.

Phalguna[9] Pollen

The moon hangs in the sky
like a lamp lit in some faraway world.

Whenever I look up, my village appears,
followed by a silence from beyond this earth.

In those late, lingering hours
before the dawn has broken,
yellow light spills across the west
like an open door-
and a song of longing drifts over the plains.

This is the light I encounter
at every turn of my life.
It makes today a shadow of yesterday-
but what ancient memory was yesterday born of?

When a flower blooms in the sky,
the dust of its pollen
stirs a storm
within my heart.

జలాలుద్దీన్ రూమీ

నీకు జీవితాన్ని స్వీకారయోగ్యం చేయడానికి
అతడెన్నో యుగాలకింద ఒక పాట పాడేడు.
నీ ఇంటికి కొన్ని కిటికీలు తెరిచేడు,
నీ కోసమొక ఆకాశాన్ని కిందికి దించేడు.

నువ్వు వింటున్నా, వినకున్నా
ఆ లోయల్లో, ఆ శిఖరాలమీద,
పదిదిక్కులూ పరవశించేటట్టుగా
బిగ్గరగా పాడుతూనే ఉన్నాడు.

ఎక్కడో తోటలో ఆకృతి ధరిస్తున్న మొగ్గ,
రెక్కలుసాగుతున్న సీతాకోకచిలుక.
పుష్పాలు, పశువులు, ప్రేమికులంతా
ఆ పాటముందు మోకరిల్లుతున్నారు.

కొన్నాళ్ళ సంఘర్షణ, అప్పటికి పుష్పసంసిద్ధి,
ఇక తొలిపూలతేనె నాలో ఊటలూరింది.
ఆ మాటల్తో గొంతు కలపగానే నా మాటల్లో
తిరిగి ఆ పాట కొత్తగా వినిపించింది.

Jalaluddin Rumi[10]

To make life acceptable,
he sang a song, ages ago.
He threw open the windows of your house
and brought the sky to your door.

Whether you listen or turn away,
he sings–loud and clear–
across the valleys and atop the peaks,
until all ten directions are lost in ecstasy.

A bud taking shape in a distant garden,
a butterfly stretching newborn wings;
flowers, beasts, and lovers–
all are kneeling before that song.

After the long struggle, the flowering;
now, the first honey gathers within.
The moment I joined my voice to his words,
the song was born anew in my throat.

లాక్కుంటే అసలే రావు

ఒక్కొక్కప్పుడు రాయాలన్న ఉద్వేగం
నిలవనీయకుండా ఊపేస్తుంది.
ఎవరితో మాట్లాడాలనిపించదు,
ఏ పని చేసినా విసుగ్గా ఉంటుంది.

కానీ, రాద్దామని కూచుంటానా,
ఒక్క మాట కూడా మొలకెత్తదు.

మిగిల ముగ్గిన పండు
తొడిమను తెంచుకున్నట్టుగా,
ఆ వాక్యమేదో
నన్ను విదిలించుకు బయటపడితే
బాగుణ్ణనిపిస్తుంది.

మాట పలకలేకపోయానంటే
నేనింకా పరిపక్వం కాలేదనుకుంటాను.
లేదా, నా చుట్టూ ఏదో
గోడకట్టుకు కూచున్నాననుకుంటాను.

తూనీగ, ప్రేమ, కవిత్వం:
ఇవి వూరకనే
చేతులు చాస్తే వచ్చేవి కావు,
లాక్కుంటే అసలే రావు.

The Unforced Line

Sometimes, the fever to write
stirs me to the core.
I have no heart for conversation;
every task feels like a burden.

But when I sit to write,
not a single word takes root.

I want the lines to break free
of their own accord–
the way a fruit, heavy and ripe,
finally lets go of the stem.

If the words refuse to come,
perhaps I am not yet ripe;
or perhaps I have thickened my spirit,
closing all the doors.

A dragonfly, love, and poetry:
these are not caught by reaching out,
nor can they be taken by force.

రంగులు కలిపే పద్ధతి

చెట్టు రంగులు కలిసే పద్ధతి
చిత్రకారులు గ్రహించాలి.
మరీ ముఖ్యం,
ఆకులు రాలుతున్నకాలం.

దాచుకున్న ముదురురంగులొక్కొక్కటే
బయటకు తీస్తుంది,
ముదురునీలం, ముతక పసుపు
ఎరుపు వెలిసిన నారింజ.

ఎండిన కాండంమీద,
బూడిదరంగు కొమ్మలచుట్టూ
కొన్ని స్మృతులు,
కొన్ని కల్పనలు.

పలచబడ్డ ఊదారంగునీడల్లో
పండుటాకుల గలగల,
ఎప్పుడో ఎవరితోనో ప్రేమగా
చెప్పుకున్న ఊసులు.

చెట్టురంగులు
కలుపుతుండగానే
నీ హృదయంలో
చిత్రమొకటి పూర్తవుతుంది.

The Tree's Palette

Painters should observe
how the tree blends its colors-
in the season
when the leaves begin to fall.

One by one, it draws out
the hues it has long held secret:
a somber blue, an ochre yellow
an orange washed thin by the sun.

Upon the dried trunk
and around ashen branches,
it brushes a few memories
and a few fancies.

In thinning violet shadows,
the fallen leaves murmur-
like whispers of love
shared with someone, long ago.

Even as the tree
continues its mixing,
a painting reaches completion
deep within your heart.

వేపచెట్ల పిలుపులు

వేపచెట్లపిలుపులు మొదలయ్యాయి,
నా ఇంటికింకెంతమాత్రం అంటిపెట్టుకోలేను.

తీపిపూలగాలులమధ్య
గడచిన జీవితం నెమరేసుకున్నాను.
దాటి వచ్చిన ప్రతి దారినీ
పదేపదే తలచుకున్నాను.

ఎన్నేళ్ళ ప్రయాణమో ఇది,
వేపపూల వికాసంతో కొలుచుకున్నాను.
గాలుల్లో తేనెలూరుతున్నంతకాలం
మట్టి ఒక రొట్టెగా నన్నూరిస్తూనేవుంటుంది.

భారమైన పాతబతుకును
జీర్ణపత్రంలా ఒదిలేసాను.
గుండెనిండా గాలిపీల్చి
కొత్తరాగం కూర్చుకున్నాను.

పచ్చని వెలుతురు పచ్చికమీద
నేత్రాలకు రెక్కలు తొడిగి ఎగరేసాను.
దేహాన్ని దొన్నెచేసి అంచులు పొర్లేలా
అమృతం ఒంపుకున్నాను.

The Call of the Neem

The neem trees begin to call;
I can no longer stay tethered to these walls.

Amidst sweet breezes,
I linger over the life I've lived,
I retrace again and again
every path I ever crossed.

I measure years
by the blooming of the neem.
As long as the winds well up with honey,
so long the earth, like warm bread, hungers me.

I have shed my weathered past
like a withered leaf.
Inhaling the morning air,
I compose a new melody.

Upon the grass, in emerald light,
I give wings to my eyes.
I have turned my body into a jar of clay,
pouring in nectar until it overflows.

నన్ను కడుపులో దాచుకుని మా అమ్మ

నన్ను కడుపులో దాచుకుని మా అమ్మ
వేపపూలమీద నడిచిఉంటుంది,
ఆ మట్టి ఇంట్లో పురిటిమంచంమీద
వేపపూలగాలినే ఊపిరిపీల్చిఉంటాను.

నాన్న ఇంకా నాకు పేరుపెట్టకముందు
నా చెల్లెళ్ళతో ఆటలు నేర్వడానికిముందు,
అమ్మతో కలిసి పంచుకున్న తొలినిశ్శబ్దంలో
వేపపూలపరాగం మిళితమైఉండాలి.

ఏ లోకాలనుండి ఈ అపరిచిత
లోకానికి పిలుచుకువచ్చిందో,
గుక్కపట్టి ఏడుస్తున్న నన్ను మా అమ్మ
వేపపూలగాలితో ఊరడించింది.

నన్ను ఒదిలి ఏ అపరిచితలోకాలకు
పయనమైపోయిందో మా అమ్మ,
చేష్టలుడిగి చూస్తున్న నాచుట్టూ
వేపచెట్లు, వేపపూలు, వేపగాలి.

Carrying Me in Her Womb

Carrying me in her womb,
my mother walked on fallen neem flowers.
In that house of clay, upon my birth-bed,
I breathed my first breath of neem.

Before my father had even named me,
before I played with my sisters,
in the first silence I shared with her,
the pollen was already there.

From what distant realm she called me
into this world, I cannot say;
but when I cried, she would soothe me
with the cooling wind of the neem.

Now, leaving for an unfamiliar shore,
she has journeyed on-
while I stand here, paralyzed;
around me: neem trees, blooms, and wind.

అడ్డు తప్పుకున్నాను

చూడు, దర్జీవాడు మిషను సూదిలో
దారం ఎక్కించి చక్రం తిప్పుతూ
లోపలనుంచి మరొక దారం పైకి లాగుతాడు,
అలా నా లోపలి సూత్రాల్ని
పైకిలాగే దారం కోసం వెతుక్కున్నాను.

దారం దొరక్కపోదు, కాని
నా హృదయంలోకి చొప్పించడమెలా?
తామ్రహరిత శోభామయలోకాన్ని
మనోలోకానికి ముడివెయ్యడమెట్లా?

బయట వినబడుతున్న ఆలాపనతో
లోపలి ఆవేదన జతపరచడమెట్లా?
అదేపనిగా వినవస్తున్న ఆహ్వానాలకు
అంతరంగంలో అంగీకారమెట్లా?

కొంత సాధన చేసాక
రహస్యం పట్టుబడింది.
ఇప్పుడు లోపలకీ, బయటకీ
నడుమ నేనడ్డుతప్పుకున్నాను.

Stepping Aside

See how the tailor threads his needle,
turns the wheel, and draws the thread
from the bobbin?
Just so, I searched for a thread
to pull my inner strings into the light.

I might find the thread, but
how do I stitch it into my heart?
How do I knot this copper-green radiance
to the world within the mind?

How can I pair the melody heard without
to the longing felt within?
How can the soul say “Yes”
to the endless murmuring of the world?

After much practice,
I seized the secret:
Between the inside and the out,
I have simply stepped aside.

పురిటి మంచం చెంతన

ఆ రాత్రి లోకమంతా వేడుక చేసుకుంటున్నది,
కొత్త ఋతువు ప్రవేశిస్తున్న సంరంభంలో
గాలులు వెచ్చబడ్డాయి.

అర్ధరాత్రి వేపచెట్ల ఉద్వేగానికి అంతం లేదు,
మనుషుల్ని నిద్రపుచ్చి దిక్కులన్నీ
చేతులు కలిపి నృత్యం చేసాయి.

ఆ రాత్రి లోకమంతా ఒక పురిటిమంచం,
ప్రసవిస్తున్న నూతనజీవితానికి
నేను మంత్రసానిని.

The World's Midwife

That night, the world was in celebration;
as the new season arrived,
the winds turned warm with promise.

At midnight, the ecstasy of the neem
                                        was boundless;
while the people slumbered, the ten directions
joined hands and danced.

That night, the world was a birth-bed;
for the new life coming into being,
I was the midwife.

ఆశించేది మరీ ఎక్కువేమీ కాదు

ఒక్కొక్కప్పుడు మనం ఆశించేది మరీ ఎక్కువేమీ కాదు,
జీవితంనుండి కొద్ది ప్రశాంతత, కొద్ది పరిశుభ్రత,
తెల్లవారు జామువేళల్లో రెస్టారెంట్లలో కనవచ్చే
దేవాలయసంరంభం.

అప్పుడే బల్లలన్నీ సర్ది ఉంటారు, తడి గుడ్డతో
తుడిచిన గచ్చులో ముఖాలు, నీడలు కనబడుతుంటాయి.
నెమ్మదిగా సీలింగుపంకాలు తిరుగుతుంటాయి, వంటగదిలో
హోమవేదిక సిద్ధంచేసినట్టు ఊకపొయ్యి
వెలుగుతుంటుంది, పాలు మరుగుతుంటాయి.

ప్రొప్రయిటరు తడి తువ్వాలొకటి నడుముకు చుట్టుకుని
హాల్లో దేవుడి పటానికి పూలమాల మారుస్తుంటాడు
ఒకటి రెండు అగరువత్తులు వెలిగించిఉంటాడు,
దేవాలయంలో ప్రాతఃకాల నైవేద్యం కోసం
తెరవేసినట్టుగా, కొంత ప్రతీక్ష, కొంత నిశ్శబ్దం.

ఒక్కొక్కప్పుడు మనం మరీ ఎక్కువేమీ ఆశించట్లేదని
అనిపిస్తూంటుంది, ఏం కోరుకుంటూంటాం, బహుశా
ఇంకా గచ్చుమీద పాదముద్రలు పడకముందే, బల్లలమీద
కాఫీమరకలు ఒలకకముందే, ఒక ప్లేటు ఇడ్లీ,
పొగలుకక్కే సాంబారు...

Not Much to Ask

Sometimes, what we ask of life is not much–
a certain calm, a certain clarity,
the temple–stillness
found in a restaurant at dawn.

The tables are newly aligned;
the freshly mopped floor reflects
faces and shadows like a mirror.
Ceiling fans turn slowly. In the kitchen,
the stove glows like a sacrificial altar,
and the milk begins to simmer.

The proprietor, a damp towel at his waist,
freshens the garland on the deity's frame.
A stray incense stick is lit.
There is a hush, a momentary waiting–
as if a curtain were drawn before an offering.

We ask for so little.
What is it we truly crave? Only this:
before footfalls mark the floor,
before coffee stains the tables–
a plate of idlis, and steaming sambar.

పదంలోపల ఏముంటుంది

పదంలోపల ఏముంటుంది? అందులోకి దూకి చూడాలా,
ప్రయాణించాలా లేక ఎక్కివెళ్ళాలా.

పదమొక నిత్యరాసాయనిక ప్రక్రియ,
అందులో కొంత అడుక్కి చేరిపోతూ, గడ్డకట్టిపోతూ
నల్లబడుతూ ఉంటుందనుకుంటాను, భూగర్భంలో
శాంతించని అగ్నిశైలాల్లాగా పదంలో ఎప్పుడూ
ఏదో ఉడుకుతూనే ఉంటుంది, గర్జిస్తూనే ఉంటుంది.
పదం మూత తెరవగానే వేడిగాలులు
పొగలుకక్కుతూ పురాతనజ్ఞాపకాలు ఎగదన్నుతాయి.

ఎన్నోసార్లు మనం బిరడా తియ్యం, రాగితీగను వెన్నంటి
ప్రవహించే విద్యుత్‌లా, పదం వెన్నంటి
ప్రవహిస్తూంటాయి రాగద్వేషాలు, కనుకనే పదాన్ని
ఒట్టి చేతుల్తో స్పృశించలేం, వేసవికాలపు నీటిఊటలో
దోసిలి జొనిపినట్టు పదప్రవాహంలో చేతులుముంచలేం.

పదంలోపల అంతులేని నిరాకార శూన్యముంటుందని
మనకేదో పురాతనమైన ఎరుక, అందుకనే
మహాసముద్రతీరాన పగిలిన శంఖాలు ఏరుకున్నట్టు,
మహాకాశవీథుల్లో మేఘాల ముఖాలు పోల్చుకున్నట్టు
మహాకావ్యాలగోడలమీద మరకలకు అర్థాలు చెప్పుకుంటుంటాం.

The Anatomy of a Word

What lies inside a word?
Do we dive into it,
travel through it, or scale its heights?

A word is a chemical fire.
Something within it settles, calcifies,
and turns to carbon.
Like magma in the earth's crust,
something is always boiling,
something is always roaring.
The moment you lift the lid,
ancient memories erupt in steam.

Often, we dare not pull the cork.
Like electricity surging through copper,
love and hate pulse along the word.
We cannot touch it with bare hands,
nor plunge our palms into its flow
as we would a cool summer spring.

An ancient intuition tells us
an endless void dwells within.
And so–
like gathering shells on a shore,
or tracing faces in the clouds,
we stand before the walls of great epics,
trying to decipher the stains.

మంకెన పూల కొమ్మ

మధ్యయుగాల మంగోల్ వీరుడి ఖడ్గంలా
నెత్తురోడుతోంది మంకెనపూల కొమ్మ
నిద్రనుండి హటాత్తుగా లేచినప్పుడు
ఎర్రబడ్డనేత్రాల్లా మంకెన పూలు.

చిత్రకూటగిరి శిఖరసానువుపైన
చూసినదావానలంలా కింశుక వనాలు
హిమాలయాల్లో పాండురాజును వేటాడిన
తుమ్మెద ఝుంకారాల్లా మంకెన పూలు.

టాల్ స్టాయి కథలో రక్తం చిమ్మిన
తార్తారువాడి దేహంలా మంకెన కొమ్మ
ప్రాచీన సవానా భూముల్లో నెత్తురూ, కన్నీళ్ళూ
కలగలిసి పూచిన కవితల్లా మంకెన పూలు.

పర్వతాల, లోయల, మైదానాల నూరేళ్ళ
ఒంటరితనంలో బందీగా మంకెనచెట్టు.
ప్రవాస దుఃఖితులు పురాతన చీనాకవులు
బెంగగా పాడుకున్న పాటల్లా మంకెనపూలు.

ఎన్నటికీ తెల్లవారని నల్లనిరాత్రి
ఆరని దీపంలా మంకెనకొమ్మ
చీకట్లు వీడని సరసీజలాల్లో
కెందామరల్లా మంకెనపూలు.

The Branch of Palash

Like the sword of a Mongol warrior,
the branch of Palash drips blood.
Like eyes flushed crimson, startled
from a sudden waking, the Palash blooms.

Like the forest fire that seized
the slopes of Chitrakoot;
like the droning bees of the Himalayas
that hunted a king[11], the Palash blooms.

Like the blood-spattered body of the Tartar
in a tale by Tolstoy[12];
like poems flowered from blood and tears
in the ancient Savannah, the Palash blooms.

Prisoner of a hundred years of solitude
amidst mountains and plains;
like the songs of exiled Chinese poets
longing for home, the Palash blooms.

A lamp unquenched
in the endless dark,
the Palash:
red lotuses in shadowed waters.

ఆ కవులంతా ఈ దారినే

ఆ కవులంతా ఈ దారినే నడిచారు
ఆకులురాలుతున్న లోయలగుండా
ఆకుపచ్చమైదానాల్లోకి.

ఎగురుతున్న ఎండుటాకులగలగలల మధ్య
నేడు కూడా చీనాకవుల పదముద్రలు.
ప్రతి ఫాల్గుణమాసంలోనూ
చిగురించిన మామిడితోపుల్లో వినవస్తాయి
కబీరు రమైనీలు, రవీంద్రసంగీత్.
కాల చక్రక్రమం ముగిసిన ప్రతివేళా
ఒక సంగంకవిసమయం

నా పూర్వకవులంతా ఈ కొండదారిన
ఈ రాళ్లబాటనే నడిచారు, ఎండిన చెరువులపక్క
మండుతున్న అడవులమధ్య, మహాజనసంద్రాలమధ్య.

ప్రతిఋతుసంధ్యవేళా వినవస్తూనే ఉంటారు
బాషో, ఇస్సా, బూసాలు
సతతహరితారణ్యాల ఆరాధకులు
అమెజాన్, కాంగో నదీతీరాల ఆదిమమంత్రగాయకులు
యురిపిడిస్ నుండి రిల్కేదాకా జీవోపాసకులు
వనదేవతాప్రేమికులు డ్రూయిడ్లు

చిగురిస్తున్న ప్రతిచెట్టూ
ఒక పూర్వకవితా వాక్యం,
నేను పుట్టకముందే
చేసుకున్న పాతవాగ్దానం.

The Ancient Compact

All those poets walked this very path,
through valleys of falling leaves
into the emerald light of meadows.

Even now, amidst the rustle of dry foliage,
the footprints of Chinese masters remain.
Every spring, in budding mango groves,
the songs of Kabir and Tagore echo-
each season is a new stage
for the Sangam bards.

All my ancestors moved along this trail,
this rocky road by parched tanks,
through forest fires and the surge of crowds.

At every threshold, I hear them still:
Basho, Issa, and Buson;
the forest-worshippers of the Amazon;
the primal singers
from Euripides to Rilke,
and the Druids, lovers of the evergreen.

Every leafing tree is
a verse from an ancient book-
a covenant made before
I was born.

ప్రతి చెట్టూ ఒక జ్వాల

మట్టితో మెత్తి, పేడతో అలికి
పిండితో ముగ్గుపెట్టి,
ఎండుకట్టెలు పేర్చి
పొయ్యి వెలిగించేది మా అమ్మ.

కట్టెలొకపట్టాన మండేవికావు,
ముందొక పొగ నీలంరంగులో
రింగురింగులుగా వంటగదినిండా
ఆవరించి అమ్మని కప్పేసేది.

ఊదుతున్న పొగగొట్టం చప్పుడు
తప్పమరేదీ కనవచ్చేదికాదు,
అప్పుడొక్కసారిగా భగ్గునరేగి
పాతాళగంగలా పైకెగసేది మంట.

పచ్చని పరివేష్టంతో, ఎర్రని ముఖంతో,
నారింజరంగు పెదాలమధ్య నీలినాలుకతో,
అగ్నిపురుషుడు పలకరించగానే
పులకించేదిపోయేది మా అమ్మ.

నేడు చూస్తున్నాను మళ్ళా, ఎండిన
కొమ్మలబూడిదరంగు అడవుల్లో
ముందొక నీలంరంగు పొగ,
ఆపై నారింజరంగు మంటలు.

శిశిరాంతవేళ చిగురిస్తున్న
ప్రతిచెట్టూ ఒక జ్వాల.

The Flame of the Leaf

Molded from clay, polished with dung,
traced with white flour-
this was the stove my mother lit,
stacking the wood just so.

The wood was stubborn.
First, blue smoke rose in rings,
veiling the kitchen, veiling my mother.

Nothing but the rhythmic hiss
and hollow whistle of the blowing-pipe.
Then, all at once, the fire erupted-
leaping like a subterranean spring.

With a halo of gold and a crimson face,
a blue tongue between orange lips,
the Fire-God emerged.
At his greeting, my mother's heart kindled.

I see it again today:
amidst the ashen winter woods,
first a blue-tinged haze,
then the orange burst of life.

At winter's close, every leafing tree
becomes a living flame.

కొత్తప్రతి

పుస్తకాల దుకాణంలో
కొత్తపుస్తకాలనడుమకనవచ్చింది,
షేక్స్పియర్ నాటకాల కొత్తప్రతి
కొత్తఅట్టతో.

నాటకాలు సరే, సంభాషణలవే
అవే స్వగతాలు, విషాదభరితకథనాలు.
పుస్తకాల్లోనేకాదు, నా జ్ఞాపకంలోనూ,
మార్పేమీ లేదు ఆ నాటకాల్లోనూ .

అయినా కొత్త అట్టమీద కొత్తబొమ్మలో
'వింటర్స్ టేల్'[20] కొత్తగా కనిపించింది.
ఏ కొత్త చిత్రకారుడో ఆ నాటకాన్ని
కొత్తగా చదివి మళ్లా కొత్తగా చిత్రించేడు.

బహుశా, నా కవితలు కూడా
అంతేననుకుంటాను, అదే ప్రపంచం,
కాని కొత్త స్ఫురణ,
కొత్త అట్ట, కొత్త బొమ్మ.

The New Edition

In the bookstore,
among the new arrivals, I found it:
a new edition of Shakespeare
wrapped in a fresh cover.

The plays remain the same-
the same soliloquies, the same griefs,
the same pity and fear.
Nothing has changed in the text,
nor in the theater of my memory.

Yet, with a new image on the jacket,
The Winter's Tale[13] appeared for the first time.
An artist read the play afresh
and dreamed a new vision for the page.

My poems are the same:
the same world, the same stories,
given a new insight-
a new image, a new light.

రాయాలనుకున్నకవిత

రాయాలనుకున్నకవిత
సగం గుర్తుండి
సగం మర్చిపోయిన
పద్యంలాంటిది.

చూస్తూన్న దృశ్యం బాగా తెలిసిన
పదప్రయోగాన్ని తలపుకు తెస్తుంది.
ఏదో నోట్లో ఆడుతున్నట్టే ఉంటుంది,
అయినా ఆ మొదటిమాటే దొరకదు.

మాట బయటకు రాబోతుంటే
మరుపు అడ్డుపడుతూంటుంది,
అప్పుడా పద్యాన్ని మొదటిసారి
విన్నప్పటి వేళలు తలచుకుంటాను.

ఒక పద్యాన్ని గుర్తుపెట్టుకోవలసింది
పదాలతోకాదు, పదాలు విడిచిన ముద్రలతో.
ఒక కవితరాయవలసింది మాటలతోకాదు,
మాటలమధ్య మౌనంతో.

The Unwritten Poem

The poem I intend to write
is a verse
half-remembered,
half-forgotten.

The scene before my eyes
strains for its familiar phrase.
The rhythm dances on my lips,
yet the first syllable escapes.

Just as the word begins to form,
a veil of forgetting descends.
I try to recall the mood-
the first time I heard its echo.

A verse should not be remembered
by its words, but by the traces they leave.
A poem should not be written
with words, but with the silence between them.

రోజువారీ జీవితం

రోజువారీ వస్తువులు, రోజూ వాడే వస్తువులు
వాడకుండా దాచుకునే వస్తువులు,
దాచుకోకుండా చూసుకునే వస్తువులు,
వాటన్నిటినీ కలిపితే ఒక జీవితం.

తన రాత్రుల శూన్యాన్ని చిత్రించాలనుకున్నప్పుడు
వాన్ గో[21] చిత్రించింది తన గదినీ, గదిలో మంచాన్నీ.
దేహాలముసుగుల్ని ప్రక్షాళనం చేసుకోవడమెలానో
చూపడానికి డేగా[22] చిత్రించిందొక స్నానపుతొట్టెను

అసలు చూసే దృక్కోణాన్నే మార్చడానికి
షెజానె[23] చిత్రించిందొక బల్లని, కుర్చీ అంచుని
రోజూ చూసే పండ్లనే, పళ్ళాల్నే
చూశాడతడు వర్తులాలుగా,చతురస్రాలుగా.

ప్రతి రోజువారీ వస్తువు చుట్టూ
జీవిత స్థిరత్వం పాతుకుంటూ వుంటుంది.
కొంత వెలుగుతో, కొన్ని చిక్కనినీడలతో
శూన్యమొక అస్తిత్వాన్ని స్ఫురిస్తూవుంటుంది.

ఒక ఖాళీ కప్పును చిత్రించాలంటే
మూడుకొలతలు బోధపడాలి.
మమేకమై నువ్వొక కప్పునీ, సాసర్నీ చిత్రిస్తే
కాలమనే నాలుగోకొలత బోధపడుతుంది.

The Quotidian

The everyday objects we use,
the things we tuck away,
and those we cannot help but gaze upon-
together, they weave the fabric.

When Van Gogh sought to paint the void
of his lonely nights,
he painted his bedroom and his bed.
When Degas wished to strip away our masks,
he looked to a simple bathtub.

To shift the very axis of our perspective
Cezanne painted the edge of a table.
The fruit and plates we see as mere things,
he saw as spheres and squares.

Around every ordinary object,
the stability of life takes root.
Between pooling light and thick shadows,
the emptiness suggests a Presence.

To draw an empty cup,
three dimensions must be mastered.
But when you become one with the cup,
the fourth dimension reveals itself.

సంజీవని కోసం

రోజంతా పనివ్యగ్రతలో ఉన్నప్పుడు
దిక్కులు దూరంగా జరిగిపోతాయి,
సాయంకాలపు నడకలో వాటిని
మళ్ళా దగ్గరగా తీసుకుంటాను.

రోజంతా మాట్లాడుతున్నప్పుడు
మాటలు అలసిపోయి వాడిపోతాయి,
రాత్రి వాటికి ప్రాణం పోయమంటూ
పూర్వకవుల్ని ప్రాధేయపడతాను.

రోజంతా యుద్ధంతో హృదయాలు
గాయపడినెత్తురోడుతుంటాయి,
వాటిని స్వస్థపరిచే సంజీవనికోసం
గంధమాదనశిఖరాలు కలగంటాను.

In Search of *Sanjivini*[14]

When the day's labor consumes me,
the ten directions drift away.
Only in my evening walk
do I gather them back.

Exhausted by the day's endless talk,
the words weary and wilt.
At night, I beseech the ancient poets
to breathe life into them.

Wounded by the the day's long struggle,
the heart bleeds in silence.
To find the *Sanjivini* that heals,
I scale the peaks within my dreams.

ఆ ఒక్క పిలుపుతో

ఆ పిలుపు
ఒక కుదుపు.

ఆ స్వరం నా ప్రపంచాన్ని అడ్డంగా
విభజించింది,
సుడిగాలులో సుళ్ళుతిరిగిన ఎండుటాకులా
నన్నెవరో పైకెత్తేసారు, చెవులు గింగిర్లు,
ధూళి తుపాను.

నేను పైకెగురుతుంటే నేలలోకి కూరుకుపోతున్నవి
ఇళ్ళు, గోడలువీథులు, టవర్లు, ఫ్లై ఓవర్లు.
మనుష్యప్రపంచాన్ని దాటి మీదప్రపంచంలోకి తేలగానే
నగరాకర్షణ నన్నొదిలేసింది,

ఇక అక్కడ చిగురించిన చింతతోపులు
విరబూసిన పాలపూలు.

ఆ ఒక్క పిలుపుతో ఆకాశం నినదించగానే
చిత్రం, నగరం గ్రామంగా మారిపోయింది.

At That Single Call

That call-
a sudden jolt.

That voice cleaved my world in two.
Like a fallen leaf in a whirlwind,
I was swept upward-
ears ringing and a storm of dust.

As I soared, the city began to sink:
houses, walls, and streets,
towers and flyovers buried in the earth.
Once I escaped that gravity,
the city released its hold.

There, in the heights, I found them:
tamarind groves in tender leaf,
and the milk-white drift of wild blooms.

With that one call echoing from the sky,
a marvel: the city turned back into a village.

ఆ ఒక్క కూజితంతో

ఆ ఒక్క కూజితంతో కోకిల
నా నగరజీవితాన్నంతా ఒక మూలకు తుడిచేసింది.

ఏనాటి భాషనో గుర్తుకు తెస్తూ
ఏప్రిల్ మధ్యాహ్నం నా ఎదట నిల్చున్నది,
కొండసంపెంగ సువాసనల కేశరాశితో
ఎవరో కిటికీపక్క పొంచిచూస్తున్నారు.

ఆ ఒక్క కూజితంతో కోకిల
నా దైనందిన జీవితాన్ని రెండుముక్కలు చేసేసింది.

అది నేను దాటి వచ్చిన ఏ అడవుల్లోంచో
దూసుకొచ్చిన శరంలాగా నన్ను గుచ్చుకున్నది,
నా చిన్ననాటి స్నేహితుడెవ్వడో మా ఊరినుంచి
బిగ్గరగా పిలుస్తున్నట్టు నన్ను కుదిపేస్తున్నది.

ఆ ఒక్క కూజితంతో కోకిల
నా బాహ్యజీవితాన్నొక వస్త్రంలాగా విదిలించింది,
అప్పుడెవరో నా దేహాన్ని ఒలిచి
హృదయాల్ని ఊడబెరుకుతున్నట్టనిపించింది.
నా ఆత్మలోకి చేయిజొనిపి
నిశ్శబ్ద గీతాన్నెవరో నిద్రలేపుతున్నట్టనిపించింది.

With That One Song

With that one cooing,
the Koel sweeps city life into a corner.
April's afternoon stands before me,
whispering a forgotten tongue;
someone peeps through the window,
tresses fragrant with wild champak.

With that one cooing,
the Koel slices my routine in two.

Like an arrow from the forest,
it has pierced me;
it jolts me like a childhood friend
calling from the distance.

With that one cooing,
the Koel snaps my life like a dusty cloth.
It is a skin being stripped,
a heart plucked from the breast.
It feels as if a hand has reached into my soul
to awaken a silent song.

లోకమొక కోకిలకోసం

లోకమొక కోకిలకోసమెంత ఎదురుచూసిందో
కోకిలకూడా లోకం కోసమంతగానూ ఆరాటపడింది.

లోకం తననుతానెంతో అలంకరించుకుంటేగానీ
కోకిల తలుపుతట్టదు.
సుగంధ ప్రవాహాల్లో పునఃపునః స్నానం చేస్తేగానీ
పాట తననభిషేకించదు.

చెట్లు తమ బరువును త్యజిస్తేగానీ
పాటలు పుష్పించవు.
ఆకాశం దిగంతాలదాకా జరిగితేగానీ
నాదం నినదించదు.

కొత్త పదజాల ప్రలోభం తగ్గితేగానీ
పాత అర్థాలు బోధపడవు.
పాత భావాల మత్తు వదిలితేగాని
కొత్త మెలకువలు తలెత్తవు.

ఒక కోకిల లోకం కోసం గొంతు సవరించాలంటే
లోకం కూడా కోకిల కోసం చెవులు రిక్కించాలి.

The World and the Koel

Just as the world waits for the Koel,
the Koel longs for the world.

Until the world drapes itself in beauty,
the bird will not knock at the door.
Until the world bathes in fragrance,
the song will not anoint it.

Until the trees unburden their boughs,
the songs will not bloom.
Until the sky meets the horizon,
the melody will not ring.

Until the hunger for new words subsides,
ancient meanings will not reveal themselves.
Until old thoughts are shed like skin,
new insights will not awaken.

For the Koel to tune its song for the world,
the world must prick up its soul for the Koel.

నువ్వు మాత్రమే పాడే పాట

చిన్న కోకిలకోసం
పెద్ద ఆకాశం ఎదురుచూస్తుంది.

ఏడాదిపాటు ఎక్కడికిపోతుందో
ఏం చదువుతుందో, ఎట్లా గడుపుతుందో,
కాని కోకిల పాడే తరుణంరాగానే
కోకిల మాత్రమే పాడుతుంది.

గొంతెత్తి కోకిల చెప్పేదిదే, నువ్వు
పాడవలసిన పాట నువ్వే పాడాలని,
నిన్ను రమ్మని పిలిచిన విందుకు
నీ బదులు మరొకరు పోలేరని.

నీ మాటలేవో నువ్వు పోల్చుకోగలిగితే,
నీ శ్రోత ఎవ్వరో అవి పోల్చుకుంటాయి.

The Song Only You Can Sing

A vast sky
waits for a tiny Koel.

For a year, no one knows
where the bird vanishes
or what it studies.
But when the season arrives,
the Koel- and only the Koel- sings.

With that voice, it tells us:
the song you were meant to sing,
you must sing yourself.
To the banquet where you were summoned,
no one can go in your place.

Once you claim your words,
they will claim their listener.

పసరువాసనల ప్రాకృతకవిత

వేకువవేళ,మధ్యాహ్నవేళ,నీరవదినాంతవేళ
చిగురించిన వెలగచెట్లమీంచి,కరకచెట్ల,
కుంకుడుచెట్ల అడవులమీంచి, నదులుదాటి
నేనెక్కడుంటే అక్కడికి నా వెంటే కోకిలపాట.

ఎంత చదువు చదివినా,ఎన్ని విద్యలు నేర్చినా
తెల్లకాగితమిచ్చి బొమ్మగియ్యమంటే,
నువ్వెన్నిసార్లు చిత్రించు,సవరబాలుడిలా
నువ్వు గియ్యగలిగేదదే కొండ,అదే కోన.

చీనావాడి చిత్రలేఖనంలా నీ కవితలో
అగణ్య పూర్వతరాలు,ఆగామి నవ్యతరాలు.
కాకిపడగలవాళ్ళ రామాయణంచుట్టలా,
ఎంత మడిచినా, ఇంకా మిగిలేవుంటుంది.

కృష్ణదేవిపేట ఏటిఒడ్డున ఎప్పుడు విన్నదో
కోకిలపాట మొదటిసారి మా అమ్మ,
ఆమె నాకందించిన పసరువాసనల
ప్రాకృతకవితనిట్లా మీకోసం చుట్టచుట్టాను.

A Poem of Raw, Green Scent

At dawn, at noon, and in the hour of dusk-
drifting over forests of wood-apple and soapnut,
crossing rivers and myrobalan groves-
the Koel's song follows.

Whatever arts you master or scholarship you gain,
given a white sheet, you will trace-
like a tribal boy-the same hills and valleys,
over and over again.

Like a Chinese ink-wash, your poem holds
generations past and those yet to be born.
Like the scroll of the folk-singers,
no matter how much you unfurl, more remains.

I know not when my mother first heard
that song on the banks of Krishnadevipeta[15],
but I have inherited that scroll:
a poem of raw, green scent, rolled up for you.

వసంతకాల సాయంకాలం

వసంతకాలసాయంకాలం
నగరం తనపనిలోతానున్నది,
60 లక్షలమంది మనుషులకు
అరవైలక్షల వ్యాపకాలు.

సంధ్యకాంతి బంగారం కురుస్తున్నా
సేకరించుకునే తీరికలేదెవరికీ,
రావిచెట్లు మరకతాలుచిమ్ముతున్నా
ఏరుకునే వ్యవధిలేదెవరికీ.

అదేపనిగా తిరుగుతున్న చక్రాలు,
ఆగకుండా మోగేహారన్లు.
60 లక్షలమంది ఒంటరితనమొకవైపు,
భాసమానసంధ్యాసమయమొకవైపు.

అప్పుడువినిపించింది, ఎక్కణ్ణుంచో
వసంతసూచక కోకిలకంఠం.
ఒకప్పుడిలానే చిలీ అంతావినేలా
సముద్రాన్ని గుర్తుచేశాడు నెరూడా[26]

A Spring Evening

It is an evening in spring;
the city is buried in its labor.
For sixty lakh people,
sixty lakh distractions.

Though dusk pours down gold,
no one gathers it.
Though the Peepal trees scatter emeralds,
no one stops to claim them.

Relentless wheels turn,
incessant horns blare.
On one side, the loneliness of millions;
on the other, a dusk, vibrant and luminous.

Then, from somewhere, it arrives–
the Koel's song, heralding the spring.
Just as Neruda once reminded
the whole of Chile[16]:
an ocean still exists.

కోకిల ప్రవేశించే కాలం

అడవిమధ్య కొండవారనొక
ఇల్లుకట్టుకున్నారువాళ్ళు.
ప్రేమతోమమ్మల్నికన్నారు,
పూలగాలుల్తో ఉగ్గుపోశారు.

కష్టించి పనిచేశారు,పూర్ణ
జీవితం కలిసిపంచుకున్నారు.
ఇంటిముంగిట పచ్చనిపందిరేసి
అతిథులకోసం ఎదురుచూశారు.

జీవించగలిగినంతకాలం జీవించాక
ఎవరినీ నెపమెంచకుండా వెళ్ళిపోయారు.
మామిడిచెట్లుపూచినదారిన మా నాన్న,
విరబూసిన వేపచెట్లతోవన మా అమ్మ.

ఇప్పటికీ ఆ చెట్లనీడన పొదరింటిలో
వారిద్దరూ మసలుతున్నట్టేఉంటుంది,
కన్నవారి కబుర్లు కడుపులో పెట్టుకుని
కోకిల ప్రవేశించే కాలమొకటి తిరిగొస్తుంది.

The Song Arrives

They built a house deep in the woods,
at the foot of a hill.
With love, they brought us into the light;
with the fragrance of flowers, they nursed us.

They toiled through the years,
sharing the bread of a full and honest life.
They raised a green awning before their door
and waited, with open hearts, for every guest.

When they had lived as long as one can live,
they departed, holding no grievances.
My father took the path of blooming mangoes;
my mother, the way of flowering neem.

Even now, beneath the shade of those trees,
they still linger in the arbor.
Carrying the echoes of their stories,
the season of the Koel returns.

Notes on the poems

1. Ismail: Mohammad Ismail (1928-2003) was a preeminent Telugu poet and critic. He is celebrated for his exquisite craftsmanship and his mastery of the 'prose-poem,' using minimalist imagery to capture the profound in the ordinary.

2. Golconda: A historic citadel in Hyderabad, originally a mud fort built by the Kakatiyas. It rose to global fame as a diamond-trading center and a seat of power under the Qutb Shahi dynasty (16th–17th centuries). It now stands as a majestic ruin.

3. Amir Khusro: (1253-1325) An iconic Indo-Persian Sufi singer, musician, and poet. Known as the 'Father of Qawwali,' he is credited with enriching the *ghazal* genre and bridging the cultures of Central and South Asia.

4. Hirabai Barodekar: (1905-1989) A legendary exponent of the Kirana Gharana in Hindustani classical music. Honored as *Gaanhira* (The Singing Diamond), her voice was known for its purity and meditative depth.

5. Amritavarshini: A celebrated, pentatonic (*Audava*) raga in Carnatic music. Tradition holds that it possesses the power to summon rain; it is associated with intense devotion and life-giving joy.

6. Anahata: Literally meaning 'unstruck,' it refers to the mystical concept of an internal, eternal sound-the "unstruck music" that vibrates in the heart. It was a central theme for mystic poets like Kabir.

7. Wang Wei: (699-761) A major Tang Dynasty poet and painter. Known for his 'painting in poetry and poetry in

painting,' he was a master of the landscape poem and a founder of the Southern School of Chinese painting.

8. Yanadi: One of the largest indigenous tribes of South India, primarily inhabiting the coastal regions of Andhra Pradesh. Traditionally hunters and gatherers, they are noted for their deep ecological wisdom and resilience as they transition toward settled life.

9. Phalguna: The final month of the Hindu lunar calendar (February-March), heralding the arrival of spring (*Vasanta*) and the vibrant colors of the vernal equinox.

10. Jalaluddin Rumi: (1207-1273) The world-renowned Sufi mystic, poet, and founder of the Mevlevi Order (the Whirling Dervishes). His *Masnavi* remains one of the most influential spiritual texts in global literature.

11. Hunted a King: A reference to King Pandu from the *Mahabharata*. Under a curse that forbade him from intimacy upon pain of death, he was unable to resist the fatal charm of the spring forest and died in the embrace of his wife, Madri.

12. A Tale by Tolstoy: A reference to 'After the Ball' (1903), a short story by Leo Tolstoy that contrasts a night of romantic splendor with the brutal, state-sanctioned torture of a Tartar soldier the following morning.

13. The Winter's Tale: One of William Shakespeare's final 'Romances.' It is a play of winter tragedy that magically resolves into a spring of reconciliation and the 'statue' coming to life.

14. Sanjivini: In Indian mythology, a celestial herb with the power to revive the dead. It is most famously sought by Hanuman in the *Ramayana* to heal the fallen Lakshmana.

15. Krishnadevipeta: A quiet town on the edge of the tribal and forest areas in Andhra Pradesh. Steeped in tribal history and the

memory of the Rampa Rebellion, it is the place where the author's mother was raised.

16. The Whole of Chile: A reference to Pablo Neruda's poem 'The Poet's Obligation' (*El Obligado*) from *Elemental Odes* (1959). In it, the poet vows that even while others are trapped in their houses, he must reach out and remind them that the ocean still exists.

Vadrevu Ch Veerabhadrudu

THE SONG ARRIVES

Selected poems: A bilingual edition

Vadrevu Ch Veerabhadrudu (b. 1962) is a distinguished Telugu poet and civil servant whose career has been a lifelong bridge between the fire of duty and the honey of the soul. A prolific author and translator of over 75 books, he has brought a vast range of voices into the Telugu literary consciousness through translation. He is a reciepient of the Sahitya Akademi Award for his translation of Dr. A.P.J. Abdul Kalam's *Ignited Minds*.

In this definitive collection, **The Song Arrives**, Veerabhadrudu presents 41 self-translated poems that mark the arrival of the 'unforced line.' These verses shed the torrential narrative of his earlier epics in favor of a pristine, 'temple-lik'clarity. From the wood-apple forests of Sarabhavaram to the 'loneliness of millions' in the modern city, these poems seek the fourth dimension within the ordinary and the sacred within the mundane.

More than a retrospective, this volume is a 'green awning' offered to the reader—a sanctuary where the fragrance of the flowering neem and the echoes of the cuckoo's song converge. It is a profound 'litany of gratitude' that honors the memory of his ancestors and celebrates the stillness found when the weaver finally becomes the witness.